క్లుప్తంగా

పర్యావరణ పరిరక్షణపై అవగాహన అవసరం

మోత్కూర్: పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సత్తయ్య అన్నారు. మండలంలోని పాలడుగు ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో బుధవారం పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్లాస్టిక్ వ్యర్థాలతో కలిగే అనర్థాలకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కమలాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట గిరి, రాములు, విజయ, ప్రశాంతి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాం పంపిణీ

మోత్కూర్ : మున్సిపల్ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం -1 చిన్నారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత బుధవారం యూనిఫాం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పురుగుల వెంకన్న, అంగన్వాడీ టీచర్ సున్నిత, తల్లులు కావ్య, రజిత, పుష్ప, లక్ష్మి, స్వాతి ,కల్పన, మమత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక

భువనగిరి : మండలంలోని వడాయిగూడెం గ్రామంలో బీజేపీ 45వ బూత్ కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశంలో బూత్ కమిటీ అధ్యక్షుడిగా శెట్టి వంశీ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ బబ్బూరి సురేష్‌గౌడ్, మండల శాఖ అధ్యక్షులు సురేష్‌రెడ్డి, నాయకులు శంకర్, రవి, స్వామి, రాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అద్దె చెల్లించని వారిపై చర్య తీసుకోవాలని వినతి


మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

చౌటుప్పల్ : కొన్నేళ్లుగా అద్దెలు చెల్లించకుండా మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి గండికొడుతున్న దుకాణదారులపై చర్య తీసుకోవాలని కోరుతూ పలువురు స్థానికులు బుధవారం మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ స్థలంలో ఏర్పాటు చేసిన దుకాణాలకు ఎలాంటి వేలం లేకుండానే కొందరు వ్యక్తులే దుకాణాలు నడుపుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికే పేరుకుపోయిన అద్దె బకాయిలను దుకాణాదారుల వద్ద వసూలు చేయాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో బొడిగె భాస్కర్, ఎండీ.చాన్ పాష, కె.శేఖర్ పాల్గొన్నారు.

సినీనటుడు మోహన్‌బాబుపై పోలీసులకు ఫిర్యాదు

భువనగిరిటౌన్ : జర్నలిస్టులపై సినీనటుడు మోహన్‌బాబు దాడి చేయడాన్ని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఖండించింది. బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి భువనగిరిలోని జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు సంబంధించిన చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యంబ నర్సింహులు, పోతంశెట్టి కరుణాకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భువనగిరి మల్లేశం, గుండేటి హరిబాబు, నరేందర్, నవీన్, కిరణ్, వెంకటేశ్వర్లు, నర్సింహ, గంధమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి చేయడం సరికాదు

మోత్కూర్ : జర్నలిస్టులపై దాడి చేయడం సరికాదని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అనఅనరు. జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ రాంప్రసాద్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు నర్సయ్య, చెరుకు ఉప్పలయ్య, మహ్మద్ గాలిబ్, సంజీవ రాము, ఎల్లయ్య , మల్లేష్ అనసూర్య, అనూష పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడికి ఖండన

యాదగిరిగుట్ట రూరల్: జర్నలిస్టులపై సినీనటుడు మోహన్‌బాబు చేసిన దాడిని ఖండిస్తున్నామని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మీడియాపై దాడి చేయడం తగదన్నారు.

ఉద్యమ నేతలను విమర్శించడం తగదు

యాదగిరిగుట్ట: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పదవులను త్యాగం చేసి, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన కేసీఆర్‌ను, గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిలను విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. యాదగిరిగుట్టలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత, గొంగిడి సునితామహేందర్‌రెడ్డిలను విమర్శించే అర్హత బీర్ల అయిలయ్యకు లేదన్నారు. సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ బాబా, గడ్డం చంద్రం, శ్రీధర్‌గౌడ్, సత్యనారాయణ, కొన్యాల నర్సింహరెడ్డి, వీరేశం, క్రాంతి, దావూద్, యూత్ వైస్ ప్రెసిడెంట్ శారాజీ రాజేష్, నజీర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

యాసంగి పనులు షురూ

- అడ్డగూడూరు మండలంలో ఊపందుకున్న వరినాట్లు
- సాగు పనుల్లో రైతన్నలు బిజీబిజీ
- అందుబాటులో ఎరువులు, విత్తనాలు


నారుతీస్తున్న కూలీలు


గొర్రు తోలుతున్న రైతు

అడ్డగూడూరు : మండలంలో యాసంగి సాగుపనులు జోరందుకున్నాయి. సీజన్ మొదలవడంతో రైతన్నలు సాగు పనుల్లో బిజీబిజీగా గడుపుతున్నారు. వేసవిలో పంట చేతికందే సమయంలో భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదంతో అకాల వర్షాలు కురిసి పంట దెబ్బతినే అవకాశం ఉంటుంది. కావునా రైతులు వానాకాలం వంట కోసిన వెంటనే యాసంగి పనులు షురూ చేశారు. కొంతమంది రైతులు విత్తనాలు వెదజల్లడం, డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరి సాగుకు మొగ్గుచూపుతున్నారు. ఈ పద్ధతిలో సాగు చేసేందుకు వ్యవసాయాధికారులు సైతం రైతులకు తగు సూచనలు అందజేస్తూ పోత్సహిస్తున్నారు. ఈ పద్ధతిలో సాగు చేయడం ద్వారా సుమారుగా గతంలో కంటే ఎకరానికి రూ. 3 వేలు ఖర్చు తగ్గుతుంది. చాలామంది రైతులు మాత్రం పాత పద్ధతిలోనే వరి నారు పోసి పొలాలను దున్ని వరినాట్లు వేస్తున్నారు.

11వేల ఎకరాల్లో వరిసాగు ..

మండలంలో యాసంగి సీజన్‌లో సుమారు 11వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేయనున్నట్లు అధికారులు అంచనా వేశారు. అందుకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచారు. అయితే వా తావరణ పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే మేలైన, నాణ్యమైన విత్తనాలే వాడాలని, చలి తీవ్రత దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. చలి తీవ్రతతో వరినారు పసుపు రంగులోకి మారుతుందని దీని నివావరణకు పగలు వెచ్చని నీటి పె ట్టాలని, సాయంత్రం నీటిని తొలగించి సస్యరక్షణ చర్యలు చేపాట్టాలని సూచిస్తున్నారు.

సూచనలు తీసుకోవాలి



వరికోతలు పూర్తయ్యాక మిగిలిన కొయ్యలను కాల్చితే నేలలోని పోషకాలు నశించిపోతాయి. భూసారం తగ్గి దిగుబడి పడిపోతుంది. రైతులు వరి కొయ్యలను పొలంలోనే కలియ దున్నాలి అందుబాటులో ఉన్న వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలి. యాసంగిలో ఏ విత్తనం వాతావరణాన్ని తట్టుకుంటుందో వాటినే వినియోగించాలి. ప్రభుత్వం గుర్తించిన సీడ్ కంపెనీల విత్తనాలు ఎంచుకుంటే మంచిది.

– పాండురంగాచారి, ఏఓ, అడ్డగూడూరు

గోశాలను ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి


ధ్వంసమైన గోశాలను పరిశీలిస్తున్న గూడూరు నారాయణ రెడ్డి, బీజేపీ నాయకులు

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బాహదూర్ పేటలో శ్రీసారబుడ్ల సావిత్రమ్మ - లక్ష్మారెడ్డి నిర్వహిస్తున్న గోశాల ను ధ్వంసం చేసినవారిని శిక్షించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరి నారాయణరెడ్డి, రాష్ట్ర మీడియా ప్యానలిస్టు ధరం గురువారెడ్డి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పడాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం దుండగులు ధ్వంసం చేసిన గోశాలను వారు పరిశీలించారు. అనంతర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గోమాత రక్షణకై హిందువులంతా ఏకం కావాలన్నారు. గోశాలపై దాడులు ఆపకపోతే ప్రతిదాడులకు సిద్ధమవుతామని హెచ్చరించారు. గో మాతల సేవ కోసం ఎన్నారైలు భూమి విరాళంగా ఇచ్చి గోశాలను ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో గోవుల ప్రాముఖ్యత, విశిష్టతకు కృషి చేస్తున్నారన్నారు. మరో వారం రోజుల్లో గోశాలను తిరిగి నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. గోశాలను కూల్చిన వారే తిరిగి గోశాలను నిర్మించాలని, లేని ఝెడల బీజేపి ఆధ్వర్యంలో కార్యచరణ రూపొందించి రాష్ట్ర వ్యాప్తంగా అందోళనలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తునికి దశరథ, దయ్యాల సంపత్, ఆనంద్, జట్టబాలనర్సయ్య, కళ్లెరాజు, భాస్కర్, గణేష్, శివ, సత్య నారాయణ, నర్సయ్య, బీరప్ప పాల్గొన్నారు.

పౌష్టికాహారం పక్కదారి పడితే చర్యలు తప్పవు

భువనగిరిటౌన్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం పక్కదారి పడితే చర్యలు తీసుకుంటామని సీడీపీఓ శాంగటి శైలజ అన్నారు. బుధవారం భువనగిరి సీడీపీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 10న పట్టణంలోని హైసింగ్‌బోర్డు కాలనీలో బాలామృతం బస్తాలు గేదెలకు వేస్తున్న క్రమంలో పోలీసుల సహకారంతో పట్టుకున్నట్లు తెలిపారు. గేదేలకు వేస్తున్న వ్యక్తి చీమల నరేష్, బాలామృతం అమ్మిన బీస నరేష్‌పై పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పౌష్టికాహారం అమ్మకాలు చేస్తున్నట్లు తెలిస్తే నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు. సమావేశంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, పలువురు ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం మెస్ చార్జీలు పెంచాలి


వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు

భువనగిరిటౌన్ : మధ్యాహ్న భోజనం మెస్ చార్జీలు పెంచి.. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎం డీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో బిల్లులు చెల్లించాలని, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఏఓ జగన్ మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెస్ చార్జీలు పెంచకుండా నాణ్యమైన భోజనాన్ని ఎలా వండి పెడతారని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన పథక కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. నెలకు రూ. 10 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగుల గుర్తించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, అనసూర్య, నిర్మల, సంధ్య, లక్ష్మీ, మమత, పద్మ, శ్యామ్, వీరాస్వామి, వాణి, కృష్ణ, ఎల్లమ్మ, శ్వేత, బుచ్చయ్య, అండాలు, కృష్ణవేణి, సుగుణ పాల్గొన్నారు.

రుణమాఫీ నగదును ఖాతాల్లో జమచేయాలి


వినతిపత్రం అందజేస్తున్న చేనేత ప్రతినిధులు

చౌటుప్పల్ : రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు ప్రకటించిన రుణమాఫీ నగదును చేనేత సహకార సంఘాల ఖాతాల్లో జమ చేయించాలని చేనేత ప్రతినిధులు బుధవారం డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ శైలజారామయ్యర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రుణమాఫీని ప్రకటించి మూడు నెలలు గడుస్తున్న ఇంకా ఆ ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. సహకార బ్యాంకుల క్యాష్ క్రెడిక్ రుణాలను మాఫీ చేయించాలన్నారు. సంఘాల బలోపేతానికి గ్రాంట్ రూపంలో ప్రభుత్వం నుండి 100కోట్ల రూపాయలు మంజూరు చేయించాలని కోరారు. చేనేత కళాకారులకు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించేందుకు ఒక్కొక్కరికి రూ.2లక్షల రుణం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆలిండియా హ్యాండ్లూమ్ బోర్డు మాజీ డైరెక్టర్ భారత వాసుదేవ్, చేనేత సహకార సంఘాల మాజీ అధ్యక్షుడు అప్పం రామేశ్వరం, నకిరేకల్ సహకార సంఘం అధ్యక్షుడు చిలుకూరు లక్ష్మీనర్సయ్య, తదితరులు ఉన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం


గుండాల : సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మండల ప్రత్యేకాధికారి


భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ ప్రభాకర్

ఆలేరురూరల్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. బుధవారం ఆలేరు జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్, ఎస్సై రజనీకర్, శారధ, మాధాని జోసప్, నాగలక్ష్మి, విజయలక్ష్మి, శివకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్, పూల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

గుండాల : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మండల ప్రత్యేకాధికారి డి.విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉనత్న పాఠశాలలో సీఎం కప్–2024 మండల స్థాయి క్రీడోత్సవాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరయ్య, ఎంఈఓ రాములు, ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, నర్సిరెడ్డి, అమరేందర్, మహేష్ పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారిని జిల్లాకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో డీపీఓ సునంద, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరనాయక్, ఎంపీడీఓ భాస్కర్, ఎంపీఓ మాజిద్, ఎంఈఓ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, పీడీలు ఉపేందర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకట్రామిరెడ్డి, సత్యావతి, కరుణాకర్, హైమావతి పాల్గొన్నారు.

అడ్డగూడూరు :క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలన్నారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు సీఎం కప్ కప్ పోటీలు ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీఓ ప్రేమలత, పీడీ నరేష్ , పీఈటీ ఉషా, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

మోత్కూర్ : విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకట రమణారెడ్డి అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్లో బుధవారం జరిగిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజ్, భాస్కరాచారి, సెయింట్ ఆన్స్ ప్రధానోపాధ్యాయులు మరియన్న, వెంకటేశం, వెంకటాచారి, రామచంద్ర, మల్లికార్జున్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల కృష్ణమూర్తికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైనా ఎల్ఓసీ చెక్కును బుధవారం కుంభం అనిల్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కందుల జంగయ్య, మాద లావణ్య శంకర్ గౌడ్, ఉక్కుర్తి స్వామి, కందుల జంగయ్య పాల్గొన్నారు.

మోత్కూర్ : మండలానికి చెందిన పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు అందజేశారు. కార్యక్రమంలో మా జీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వార్డ్ కౌన్సిలర్ కురేళ్ల కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకన్న, కొనతం నరేందర్ రెడ్డి, అన్నెపు పద్మ, సమీర్, నిమ్మల శ్రీను, గడ్డం లక్ష్మయ్య, నగేష్, శ్రీను, సమ్మయ్య, సురేష్, అనిల్, శేఖర్ చారి, జానీ, రాహుల్, అనీఫ్, నర్సింహ, నరేష్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించాలి


మాట్లాడుతున్న యాతాకుల వెంకన్న

రామన్నపేట : రాష్ట్రంలోని ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్యతో పాటు వైద్యం అందించాలని ధర్మసమాజ్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ నాయకుడు యాతాకుల వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం రామన్నపేటలో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని, ప్రభుత్వ ఆస్పత్రులను కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్ది పేదలకు వైద్యం అందించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్రనాయకుడు ఎస్‌కే చాంద్, మండల అధ్యక్షుడు నోముల శంకర్, ఆర్‌టీఐ రక్షక్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు అవనగంటి సతీష్ దీక్షలను ప్రారంభించారు. దీక్షల్లో మండల అధ్యక్షుడు అశోక్, మేడి మల్లేష్, కార్యదర్శి కూరెళ్ల నర్సింహ, నకిరేకంటి స్వామి, నకిరేకంటి నరేందర్, దిలీప్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి


మాట్లాడుతున్న గోద శ్రీరాములు

భువనగిరిటౌన్ : సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల శిబిరాన్ని సందర్శించారు. మాట్లాడారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు జీవిత, ఆరోగ్య బీమా రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్న సందర్భంలో బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ శాసనసభ పక్ష నాయకుడు కూనంనేని సాంబశివరావుతో ఫోన్‌లో మాట్లాడి ఉద్యోగులు చేస్తున్న ఉద్యమం గురించి తెలియజేసి వారిని కలుసుకునేందుకు ఈ నెల 14న సమయం ఇప్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ జిల్లా సమితి సభ్యులు చిగురుల లింగం ఉద్యోగస్తులు రచ్చ భారతి ముదిగొండ జమ్ములు స్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గీతా జయంతి


భూదాన్‌పోచంపల్లి : గీతా పారాయణం చేస్తున్న భక్తులు


రాజాపేట: శ్రీరామకృష్ణ సాయి మందిరంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం గీతా జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నగర సంకీర్తన, శ్రీపాండురంగస్వామి, గీతా అష్టోత్తర శతనామావళి పూజలు, గీతా యజ్ఞాన్ని నిర్వహించారు. అనంతరం గీతా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో కటకం తుకారాం, బల్ల దుర్వాసులు, చిట్టిపోలు గోవర్ధన్, కొంక వీరేశం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో బుధవారం గీతా జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సదర్భంగా ఆలయ పూజారి చలివేదుల వెంకట రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఆలయ మూర్తులకు అభిషేకాలు, వస్త్రాలంకరణ, అర్చనలు చేశారు. అనంతరం తి గుళ్ల రామమూర్తిశర్మ ఆధ్వర్యంలో భగవద్గీతా శ్లోకా ల పఠనం, హోమం నిర్విహించారు. ఈ కార్యక్రమంలో రిటైడ్ ఉపాధ్యాయులు రాపోలు రామచంద్రారెడ్డి, బిర్రు సుదర్శన్, దామోదర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పల రమేష్, భక్తులు మార్త వెంకటేశం , రాజేశ్వర్ గుప్త, రాజు, సోమయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చిత్రపటానికి పాలాభిషేకం


ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామంలో అలుగుపోస్తున్న వలిగొంగ చెరువు వద్ద బుధవారం కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఎండీ నసిరుద్దీన్, ఎండీ యాకుబ్, ఎండీ ఉస్మాన్, సత్యప్రకాశ్, విజయ, జహంగీర్, కిషన్, బాలరాజ్, రాజశేఖర్, పాండు, బాబు, శ్రీశైలం పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రాజాపేట : మండలంలోని రేణికుంట గ్రామానికి చెందిన బర్ల నికిష, సాత్విక్‌ల తల్లిదండ్రులు మృతి చెందారు. దీంతో ఆ ఇద్దరు చిన్నారులు అనాథలయ్యారు. కాగా బుధవారం గ్రామానికి చెందిన కర్రె వెంకటేశం అనాథ పిల్లలను పరామర్శించారు. అనంతరం రూ. 50వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న కర్రె వెంకటేశ్

పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలి


బొమ్మలరామారం : ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

బొమ్మలరామారం : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. తప్పులు లేకుండా యాప్‌లో వివరాలను వివరాలు నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి, సర్వేయర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ శాంతిలాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఇంటి వద్దకు వెళ్లి ప్రస్తుత పరిస్థితి, స్థలానికి సంబంధించిన పత్రాలను అడిగి, ట్యాబ్‌లో వివరాలను నమోదు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను విమర్శిస్తే ఊరుకోం

యాదగిరిగుట్ట: ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను విమర్శిస్తే ఊరుకోం ఊరుకునే ప్రసక్తి లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలరాజు, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, మాజీ ఎంపీపీ శ్రీశైలం, నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆలేరు అభివృద్ధి కోసం ఏడాది కాలంగా అహర్నిశలు కృషి చేస్తున్న బీర్ల అయిలయ్యను విమర్శిస్తే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. త్వరలోనే బీఆర్ఎస్ భూస్థాపితం కావడం ఖాయమని విమర్శించారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

ఆలేరురూరల్ : ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు ఎం.ఎ.ఎజాజ్, కొండ్రాజు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నీలం వెంకటస్వామి, మాజీ ఎంపీపీ పిక్క శ్రీనివాస్, బీదని భాస్కర్, ఎగ్గిడి రవి, నాగరాజు, కూళ్ల సిద్దులు, నరేష్‌నాయక్, పాండు, మహేష్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి


యాదగిరిగుట్ట : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇంటి ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

ఆలేరురూరల్ : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణంలో, గ్రామాల్లో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆలేరు నుంచి యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఇంటి వరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన పాదయాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలే వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలేరు పట్టణంలోని బీరప్ప ఆలయం వద్ద గల సుమారు 20 ఎకరాల స్థలంలో 2005–06లోనే 250మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారని వాటిని ఇంతవరకు పంపిణీ చేయలేదన్నారు. బీరప్ప ఆలయ సమీపంలో స్థలం కేటాయించిన వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, తెడ్డు ఆంజనేయులు, భాస్కర్, రవి, సంపత్, జంగ సరళ, నాగమణి, నీలమ్మ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: ఆలేరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుపేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇంటి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, చౌడబోయిన కనకయ్య, ఆంజనేయులు, దార ఓదయ్య, భవాని, రవి, సంపత్, సరళ, నాగమణి, నీలమ్మ తదితరులున్నారు.

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలి


వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

రామన్నపేట : అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలి యూనియన్ మండల అధ్యక్షురాలు గురుకు లలిత, సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు అన్నారు. బుధవారం పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐసీడీఎస్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. వివిధ డిమాండ్ల సాధనకోసం ఈ నెల 12న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, సువర్ణ, నకిరేకంటి రాము తదితరులు పాల్గొన్నారు.